విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

సోమవారం 07 జులై 2025 8 పేజీలు

దుర్గమ్మను దర్శించుకున్న డీజీపీ

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను ఆదివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా దంపతులు దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. దర్శనం అనంతరం ఇటీవల ఆలయంలో చేపట్టిన సంస్కరణలను, ఆలయ అభివృద్ధి గురించి ఈవో శీనా నాయక్ డీజీపీకి వివరించారు.

సీపీఐ పటిష్టతకు కృషి

ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-తాడికొండ : గ్రామాలలో పార్టీ పటిష్టతకు నాయకులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ సీపీఐ శాఖ మహాసభ ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడారు. పొన్నెకల్లు గ్రామం కమ్యూనిస్టుల కంచుకోట అని కొనియాడారు. నాయకులు ప్రజలలో ఉండాలని కోరారు. పున్నమ్మ చెరువు విషయం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. మరికొద్ది రోజులలో పున్నమ్మ చెరువుపై విచారణ జరుగుతుందన్నారు. బడా రాజకీయవేత్తల అండదండలతో చెరువును కొల్లగొట్టారని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన మరిన్ని మిగతా 2 లో ...

ప్రజా సమస్యల పరిష్కారానికి

సీపీఐ శ్రేణులు శ్రమించాలి

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దుర్గాభవాని

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దుర్గాభవాని అన్నారు. స్థానిక బెల్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ ఆడిటోరియంలో ఆదివారం సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ 25వ మహాసభ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సీపీఐ శత వార్షికోత్సవం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దుర్గాభవాని మాట్లాడుతూ చరిత్రలో మచిలీపట్నంకు ఎంతో ప్రాధాన్యత ఉందని, సీపీఐ ఏర్పడి వందేళ్ళు అయితే బందరులో పార్టీ ఏర్పడి 75 సంవత్సరాలైందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మిగతా 2 లో ...

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు

విశాలాంధ్ర-దాచేపల్లి: కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబరు కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అద్యక్షుడు కొమెర వెంకట్రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నారాయణ పురంలోని సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమెర వెంకట్రావు మాట్లాడుతూ ఈ నెల 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గాలు చేపట్టిన ఈ సమ్మెకు మద్దతుగాను, వ్యవసాయ రంగాన్ని రక్షించడం కోసం ఆ రోజు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసే సమయంలో పంటకు మద్దతు ధర చట్టాన్ని చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రైతులకు నమ్మక ద్రోహం చేస్తున్నట్లు ఆరోపించారు. రద్దు చేసిన మిగతా 2 లో ...

టూరిజంపై దృష్టి

భవానీ ద్వీపానికి పూర్వవైభవం

కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర -విజయవాడ : పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి పలు పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని.. ఎన్‌టీఆర్ జిల్లాలోనూ పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెడుతున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ భవానీ ద్వీపాన్ని సందర్శించారు. అక్కడ పర్యాటకులకు చేసిన ఏర్పాట్లను, సెల్ఫీ పాయింట్లు, మేజ్ గార్డెన్, బోటింగ్ పాయింట్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయని.. ప్రత్యేక దార్శనిక ప్రణాళికతో పర్యాటక రంగ స్థూల విలువ (జీవీఏ)ను పెంచడంపై దృష్టిసారించినట్లు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలో గాంధీహిల్, డా. బీఆర్ అంబేద్కర్ సామాజిక మిగతా 2 లో ...

విద్యార్థుల బకాయిలు

విడుదల చేయాలి

11న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా... యశ్వంత్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

సీపీఐ పటిష్టతకు కృషి

పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రత్యేక న్యాయస్థానం ద్వారా అగ్రిగోల్డ్ అక్రమ ఆస్తులను విచారించటం జరుగుతుందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ పేదల పక్షాన సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని అన్నారు. పట్టణంలో నివసిస్తున్న పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంత పేదలకు మూడు సెంట్లు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంపు, స్మార్ట్ మీటర్లు గురించి మాట్లాడారు. ఆగస్టు 4, 5 తేదీలలో జరిగే జిల్లా మహాసభను, అలాగే 23, 24, 25 తేదీలలో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, గ్రామ కార్యదర్శి రామినేని రామారావు, కోట ఉమామహేశ్వరరావు, రేపూడి శ్రీనివాసరావు, కంభంపాడు దేవుని దయ, దామినేని పద్మారావు, కోటా భూపతిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ శ్రేణులు శ్రమించాలి

మద్య కుల, మత విద్వేషాలు రగిలించి, లౌకికతత్వానికి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు, హింస లెక్కలేనంతగా పెరిగిపోతుందని, వాటిని అదుపు చేయడానికి పాలకులు తీసుకుంటున్న చర్యలు శూన్యమన్నారు. మహళ అభ్యుదయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం లో కమ్యూనిస్టు పార్టీ ఎల్లపుడు అగ్రభాగాన నిలుస్తుందన్నారు. మచిలీపట్నంలో సర్కార్‌తోట, శారదానగర్ ఏరియాలు, కోన, పల్లెతుమ్మలపాలెం తదితర ప్రాంతాల్లో భూపోరాటాలు నిర్వహించి వేలాది మందికి భూములు ఇప్పించిన ఘన చరిత్ర సీపీఐదేనని అన్నారు. సీపీఐ పెడన పట్టణ కార్యదర్శి తుమ్మా చిన్న కొండయ్య, ఎం. మురళీకృష్ణ సభలో సందేశం ఇవ్వగా కోసూరు అప్పారావు విప్లవ గేయాలు ఆలపించారు. పార్టీలో దీర్ఘకాలంగా సేవలందించిన అన్నపూర్ణమ్మ, నాగేశ్వరమ్మ, సలాన కోటేశ్వర రావు, రామకృష్ణ, దుర్గాభవాని, దేవభక్తుని నిర్మలను సత్కరించారు.

నూతన కమిటీ ఎన్నిక :

సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శిగా చైతన్య, సహాయ కార్యదర్శులుగా గగన్, ఈశ్వరరావు, నియోజకవర్గ సభ్యులుగా రామకృష్ణ, కొమ్ము ప్రసాద్, రామారావు, నెలబాలుడు, దేవభక్తుని నిర్మలను నియమించారు.

టూరిజంపై దృష్టి

న్యాయ మహాశిల్పం, బాపూ మ్యూజియం, మొగల్రాజపురం గుహలు, అక్కన్న మాదన్న గుహలు తదితరాలు ఉన్నాయన్నారు. మైలవరం నియోజకవర్గం పరిధిలోని కొండపల్లి ఖిల్లాను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జంగిల్ సఫారీ, బయోడైవర్సిటీ పార్కు, నేచర్ ట్రయల్స్ తదితరాల అభివృద్ధి ద్వారా మూలపాడు బటర్‌ఫ్లై పార్కు వద్ద 250 హెక్టార్ల ఎకో టూరిజం అభివృద్ధిని జిల్లా దార్శనిక ప్రణాళికలో పొందుపరచడం జరిగిందన్నారు. ఏపీటీడీసీ, బీఐటీసీ-భవానీ ద్వీపం అభివృద్ధితో కొత్త టూరిజం సర్యూట్లపైనా దృష్టిపెట్టినట్లు వివరించారు. జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి కూడా మంచి అవకాశాలు ఉన్నాయని.. కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు నగరానికి వచ్చే లక్షలాది భక్తులు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, మధురానుభూతులతో తిరిగివెళ్లేలా టూరిజం సర్యూట్లను అందుబాటులోకి తేనున్నామని.. వచ్చే దసరా ఉత్సవాల్లో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తిరుపతమ్మ దేవాలయం, తిరుమలగిరి ఆలయం, వేదాద్రి, శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి ఆలయం ఉన్నాయని, అదేవిధంగా తిరువూరు నియోజకవర్గంలో నెమలి వేణుగోపాల స్వామి టెంపుల్, మారెమ్మ టెంపుల్ వంటివి ఉన్నట్లు వివరించారు. పర్యాటకులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందీలేకుండా ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడిపేలా చొరవచూపనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చి, జిల్లాను పర్యాటకులకు స్వర్గధామంగా నిలిపేందుకు గౌరవ విజయవాడ ఎంపీ, గౌరవ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, టీమ్ ఎన్టీఆర్ భాగస్వామ్యంతో కార్యాచరణ దిశగా అడుగులేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల బకాయిలు విడుదల చేయాలి

సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని బస్‌స్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యశ్వంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి, తల్లిదండ్రులకి, యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత తూతూ మంత్రంగా కేవలం రూ.600 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల నాటికి ఈ రాష్ట్రంలో రూ.3900 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.2600 కోట్లు కేటాయించిందని, ఆ కేటాయింపు కేటాయింపుగా ఉండిపోయింది తప్ప ఇంతవరకు ఒక్క విద్యార్థికి ఒక రూపాయి విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మైలా డేవిడ్, సుదర్శనం అమర్నాథ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు జమ కానందువలన విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుంచి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 77 రద్దు చేస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేటికి పీజీ విద్యార్థుల పట్ల ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని మండిపడ్డారు. పేద విద్యార్థులకు పీజీ విద్య అభ్యసించడానికి శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జులై 11న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో జిల్లాలోని విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజయ్, సాయి గణేష్, కిరణ్, సంతోష్, ప్రవీణ్, రాజా శేఖర్, యశ్వంత్, రాజేంద్ర, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులపై
పని ఒత్తిడి తగ్గించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : పల్లె సీమలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందినట్లే అన్న జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాటలు ఆచరణ సాధ్యం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీజీవో హోమ్ లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సమావేశం సంఘ అధ్యక్షులు వైవిడి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాలని సమావేశం జరిపామన్నారు. మొత్తం ఆరు గ్రేడ్ లుగా ఉన్న పంచాయితీ కార్యదర్శులను మూడు గ్రేడ్ లుగా మార్పు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ పదోన్నతుల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం పట్ల రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర కార్యదర్శి డివి రమణ, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి జీటీవీ రమణ, ఉపాధ్యక్షులు వై. హేమంత్ కుమార్ రెడ్డి, కోశాధికారి కె. వెంకటాద్రి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమర్నాథ్, మోహన్ బాబు, కోనసీమ జిల్లా అధ్యక్షులు సూరపరాజు తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

జగజ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-నందిగామ: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిరస్మరణీయంగా నిలిచిపోతారని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు అన్నారు ఆదివారం బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక గాంధీ సెంటర్లో బాబు జగజీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి అందించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

జగజ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: రావెళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి : భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలో వాడవాడలా ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి భారతదేశానికి అనేక రకాలుగా చేసిన సేవలను వివరిస్తూ కొనియాడినట్లు ఎం ఈ ఎఫ్ ఉమ్మడి కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల ముఖ్య సలహాదారుడు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో ఆదివారం పెదపారుపూడిలో తెలిపారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు గన్నవరంలో , ఎం ఈ ఎఫ్ ఉమ్మడి కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల ముఖ్య సలహాదారుడు రావెళ్ల వరుణ కుమార్ కలువ పాములలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి 2024 - 25 సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 500 మార్కులు దాటిన విద్యార్థులకు రావెళ్ల సొంత నిధులు వెచ్చించి బహుమతులుగా అందించినట్లు ఆయన వివరించారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

వాటినే మళ్ళీ ఇంకో రూపంలో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నట్లు పేర్కొన్నారు. సీఐటీయూ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సంబంధించిన కొనుగోలు వ్యవస్తను కార్పోరేట్ల చేతుల్లోకి కేంద్ర ప్రభుత్వం నెట్టిందని ఆరోపించారు. ఇప్పటికైనా స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండు చేశారు. ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అద్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పార్టీ సీనియరు నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉమ్మడి శాఖల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మహిళలు పాల్గొన్నారు.



విజయవాడలోని కృష్ణాలంక రాణి గారి తోట పీటర్ రోడ్డులో మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి సందర్భంగా అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడపంగు అనిల్, శేఖర్, బంది, అనిల్, రాజా తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధ తాళలేక కౌలు రైతు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): అప్పుల బాధ భరించలేక గడ్డి మందు తాగి కౌలు రైతు మృతి చెందిన విషాద ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మైలవరం మండలం కొత్త చంద్రగూడెం గ్రామానికి చెందిన గనిపిశెట్టి వేణుగోపాలరావు(43) కౌలుకు పొలం తీసుకుని పత్తి పంట సాగు చేస్తున్నాడు. వ్యవసాయం కోసం అప్పులు చేసి పంట వేశాడు. ఒక పక్క ఆర్ధిక ఇబ్బందులు, మరోక పక్క అప్పులు వారు ఒత్తిళ్లతో ఈనెల 4వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు మైలవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండ ప్రాంతాల్లో ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలి

జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: కొండ ప్రాంతాల్లో నివాసముంటున్న వారి ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విజయవాడ నగరంలోని మొగల్రాజపురంలోని చంద్రరాజేశ్వరరావుభవన్‌లో సీపీఐ 7వ డివిజన్ 2వ మహాసభ సీపీఐ నాయకులు మాణిక్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకుని అనేక దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలు మాత్రమే ఇచ్చారు, ఆ పట్టాలు కూడా ఇంకా కొంతమందికి ఇవ్వలేదని, పట్టాలతో వారి కుటుంబ అవసరాలకు బ్యాంకులలో రుణాల కోసం రిజిస్ట్రేషన్లు లేనందున బ్యాంకు వారు బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని, పిల్లల చదువులకు, వివాహ అవసరాలకు ఉన్న పట్టాలతో ఉపయోగం లేకపోతుందని అన్నారు. ప్రభుత్వం కొండ ప్రాంతాల్లో ఉంటున్న వారి ఇళ్లకు పట్టాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబశివరావు, అప్పురబోతు రాము, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నూతన కమిటీ ఎన్నిక

9 మందితో కమిటీని ఎన్నుకున్నారు. వారిలో డివిజన్ పార్టీ కార్యదర్శిగా పూసర్ల లక్ష్మణరావు, సహాయ కార్యదర్శిగా మాణిక్యాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులకు నగదు ప్రొత్సహాలు : సిఐ శ్రీనివాస్

విశాలాంధ్ర-గుడివాడ : చదువుతో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వ్యక్తుల్లో డా॥అంబేద్కర్, బాబు జగజ్జీవనరామ్‌లు ముందు వరుసలో ఉంటారని, బాబు జగజ్జీవనరామ్ సంక్షేమ సంఘం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రొతహాలు అందించడం అభినందనీయమని 1టౌన్ సిఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్‌జీవ్ హోమ్‌లో బాబూ జగజ్జీవన్‌రావ్ 39వ వర్థంతి సందర్భంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు రూ.5వేలు చొప్పన ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్ అధ్వర్యలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డిప్యూటి తహశీల్దార్ పిఎల్,ఎన్ రాజకుమారి, మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, సర్పంచ్ రాధకృష్ణ, ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, టిడిపి నాయకులు అందుగుల ఏసుపాధం, లెక్చరర్ విజయకుమార్‌లు పాల్గొని విద్యార్థులకు నగదు ప్రొత్సాహలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోదమాల గంగాధరరావు, అద్దంకి మాణిక్యాలరావు, వేశపొగు ఇమానుయేల్, జమపండు, ప్రశాంతి, కలపాల కిరణ్ పాల్గొన్నారు.

2 టౌన్ సీఐగా హనీష్ బాధ్యతలు

విశాలాంధ్ర - గుడివాడ : టూటౌన్ సీఐ జెఆర్‌కె హనీష్ ఆదివారం బాధ్యతల స్వీకరించారు. గతంలో పనిచేసిన సిఐ నాగప్రసాద్ ఏలూరు రేంజ్ విఆర్‌కు వెళ్ళారు. విజయవాడ కంట్రోల్ రూమ్ సీఐగా పనిచేస్తున్న హనీష్ గుడివాడకు బదిలీపై వచ్చారు.

ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన లారీ

ఒకరు మృతి.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-నందిగామ : లారీ ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిగా మరొక ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం వత్సవాయిలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు వత్సవాయి - వైరా వెళ్లే రహదారిలో వత్సవాయి వద్ద లారీ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టడంతో గ్రామానికి చెందిన చల్ల వేణు (23) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలు పాలైన పెనుగొండ బాలు, రాయల రాంబాబును విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా స్థానిక ఎస్సై ఉమామహేశ్వర రావు తెలిపారు.

మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మొహరం సందర్భంగా ముస్లిం సోదరులకు పంజా సెంటర్ సమీపంలో మహబూబ్ సుభాని జండా చెట్టు దర్గా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన షర్బత్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ముస్లిం సోదరులకు షర్బత్తును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మౌలానా ఖదీర్ చేసిన ప్రార్థనల్లో వెలంపల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు షేక్ హసన్ భాష (జెడ్ ఎస్ బాషి) మాట్లాడుతూ ఇమామ్ హుస్సేన్ ఆత్మార్పణ దినమైన మొహరంను ముస్లిం సోదరులు ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారని చెప్పారు. తమ కమిటీ తరఫున షర్బత్తును పంపిణీ చేసి ముస్లిం సోదరులకు తమ వంతు సేవలందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ అన్సారి, ఖదీర్ భాష, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై పొటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం ఇంద్రకీలాద్రి పై భక్తులు పొటెత్తారు. ఆషాడ మాసం కావడంతో ఏకాదశి రోజున అమ్మవారికి సారెను సమర్పిస్తే మరింత శుభం కలుగుతుందనే నమ్మకంతో వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దీంతో మహామండపం లిఫ్ట్ వైపు దారి, ఘాట్ రోడ్డు వైపు భక్తులు కిక్కిరిసిపోయారు. భక్తులు త్వరితగతిన దర్శనాలు పూర్తిచేసుకుని కొండపై నుంచి దిగువకు పంపేందుకు ఆలయ ఈవో శీనా నాయక్‌తో పాటు ఏఈవోలు, ఆలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ద్వారా రద్దీని ఈవో శీనా నాయక్ ఎప్పటికప్పుడు పరిశీలించారు. రద్దీ దృష్ట్యా అంతరాయలం దర్శనాలకు అనుమతి పై నియంత్రణ విధించారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

త్యాగాలకు చిహ్నం మొహర్రం

మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): త్యాగాలకు చిహ్నం మొహరం అని మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాత్రి వన్ టౌన్ లోని పంజా సెంటర్లో మొహరం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే కార్యక్రమం మొహరం అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ డాక్టర్ ఎం వి. రాజారాం, వెస్ట్ డివిజన్ ఏసిపి దుర్గారావు, కొత్తపేట సీఐ చిన కొండలరావు, లంకా పీర్ పంజా రన్ హుస్సేని, హాజీ ముతావల్లి ఎస్.కె జిలాని సైదా, ముజావర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి 54 డివిజన్ నాయకులు షేక్ హసన్ భాష (జెడ్ ఎస్ బాషి), తదితరులు పంజాలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

'మోహర్రం'కు పటిష్ట బందోబస్తు : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ముస్లిం సోదరులు పవిత్రంగా ఆచరించే మోహరం దుఃఖ దినాల కార్యక్రమాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో మోహరం నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మోహరం సందర్భంగా ప్రతి పంజా వద్దకు ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా వెళ్లి అక్కడ నిర్వహించే కార్యక్రమాలు ఏఏ సమయాలకు ప్రారంభమవుతాయని మత పెద్దలనడిగి తెలుసుకుని ఆ కార్యక్రమాలకనుగుణంగా సిబ్బందిని విధులకు కేటాయిస్తూ నిబద్ధతగా విదులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పంజా వద్ద నుండి పీర్ల ఊరేగింపు జరిగే ప్రతి మార్గం వెంబడి డ్రోన్ కెమేరాలతో పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, డేగ కన్నుతో నిశితంగా పరిశీలిస్తు గొడవలకు, అల్లర్లకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. శనివారం నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు జరిగిన ప్రతీ కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించే విధంగా పోలీసులు తీసుకున్న చర్యలు సత్ఫలితాన్నిచ్చాయని ఎస్పీ తెలిపారు. మోహరం సంతాప దినాలను పురస్కరించుకుని ముస్లిం సోదరులు సెంటర్లో బ్లేడ్లతో ఛాతిపై గాయపరచుకోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అనంతరం స్థానిక మసీదులో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. ఆదివారం సాయంత్రం జరుగనున్న చెస్ట్ బీటింగ్‌కు కూడా బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేసి ఏ విధమైన ఘర్షణలకు, అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ ఆర్. గంగాధర రావు తెలిపారు.

BEFORE THE A. P. STATE CONSUMER DISPUTES REDRESSALCOMMISSION AT VIJAYAWADA

F. A. No.516 of 2024

Between:

Andhra Hospitals & Others .... Appellants

And

Yerramasetti Sekhar & Others .... Respondents

Notice to Respondent No.3.

R-3. Yerramasetti Amar, S/o. Late Y S B N Murthy, D. No.48-11-17/1, Currency Nagar, Ward – 2, Vijayawada.

Please take Notice that the above matter is posted to 18-08-2025 at 10:30 am for your personal appearance. Therefore, you are hereby informed to appear before the above Commission either in person or through an Advocate on the above date or the matter would be decided in your absence.

(As per the Orders of the Hon'ble A. P. State Consumer Redressal Commission at Vijayawada)

Vijayawada 07-07-2025

Somu Krishna Murthy Advocate

పోలంపల్లి ప్రాజెక్టును ఆధునీకరించాలి

దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : నియోజకవర్గంలోని వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మున్నేటిపై నిర్మించిన పోలంపల్లి ప్రాజెక్టును ఆధునీకరించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జగ్గయ్యపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే పోలంపల్లి ప్రాజెక్టును ఆధునీకరించి, వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని కూడా మరమ్మతులు చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటుచేసిన కార్మిక సంక్షేమ బోర్డును కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని గతంలో కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా 13 రకాల పథకాలను అమలు చేసే వారిని నేడు ఆ పరిస్థితి లేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డును అభివృద్ధి చేసి నిధులు కేటాయించి కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన 13 రకాల పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా జగ్గయ్యపేట పట్టణంలో అనేక రకాల సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కమిటీని ప్రకటించారు.

నూతన కమిటీ :



సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కమిటీలో 13 మందిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శిగా అంబోజి శివాజీ, సహాయ కార్యదర్శులుగా కనకపూడి బాబురావు, పోతుపాక వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు, నీలకంఠం శివప్రసాద్, వల్లం కొండ బ్రహ్మం, పొన్నం నరసింహారావు, పద్మాల వెంకటేశ్వర్లు, కటారపు కన్నయ్య, గొర్రెపాటి కుమారి, మెటికల శ్రీనివాసరావు, కరిసే మధు, షేక్ జానీలను ఎన్నుకున్నారు.

మేయర్‌ను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యుల అభ్యర్థులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీకి జరుగుతున్న అభ్యర్థుల ఎన్నిక నేపథ్యంలో కమిటీ సభ్యులుగా నామినేషన్ వేసిన 1వ డివిజన్ కార్పొరేటర్ ఉద్దంటి సునీత, 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిని శనివారం కలిశారు. స్టాండింగ్ కమిటీ నామినేషన్ సందర్భంగా వారిని బలపర్చేందుకు పలువురు కార్పొరేటర్లు కూడా మేయర్‌ను ఆమె చాంబర్‌లో కలిశారు.

ప్రతిసమస్యను పరిష్కరించే దిశగా పీజీఆర్ఎస్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతివారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, నగరంలోని 3 జోనల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మహమ్మద్ ప్రవక్త మనుమడు హజరత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి ప్రతీక గా మొహర్రం జరుపుకుంటారని హుస్సేన్ కమిటీ గురువు మౌలానా సయ్యద్ సైఫ్ ఆబెది వివరించారు. ఆదివారం అలిసఖీపాలెంలో అమరవీరులకు రక్త తర్పణం చేశారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా మాట్లాడుతూ ప్రాణ త్యాగం చేసిన కర్బలా అమరవీరులను స్మరించుకోవటమే మొహర్రం మని షియా మతస్థులు శోక గీతాలు ఆలపిస్తూ యా హుస్సేన్ యా అబ్బాస్ అంటూ అందురూ బ్లేడ్ తో చెస్ట్ బీటింగ్ తో రక్తం తర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇషాద్ జవాద్ అలి అధ్యక్షుడు ఖాసీం అలి జనరల్ సెక్రెటరీ కాలేమి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్షయాన అవకాశం అందరూ సాధించాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట : ఇప్పటి వరకు మన దేశస్తులు నేరుగా అంతరిక్షయానం చేసిన సందర్భాలు లేవని, దీన్ని సాధ్యం చేసే దిశగా ప్రతి బాలిక కృషి చేయాలని మన దేశం తరపున అంతరిక్షయానానికి వ్యోమగామిగా ఎంపికైన జాహ్నవి దంగేటి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా విస్సన్నపేట మండలంలో పర్యటిస్తూ, కొండపర్వ గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో అంతరిక్షయానం చేసిన కల్పనాచావ్లా, సునీతా విలియమ్స్ భారత మూలాలున్న అమెరికా దేశ మహిళలన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన తాను ఇంటర్మీడియట్ వరకు స్వగ్రామంలోనే చదువుకున్నా, ఇంజనీరింగ్ విద్యను పంజాబ్‌లో పూర్తి చేసినట్లు వివరించారు. ఆమెతోపాటు ప్రిన్సిపల్ ఎస్.వాణి, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

అలరించిన నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి అగ్రహారంలోని 2వ వార్డులో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కళారత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం ఆధ్వర్యంలో కొనసాగుతున్న కూచిపూడి నాట్య శిల్పారామంలో ఆదివారం ఆషాఢశుద్ధఏకాదశి (తొలి ఏకాదశి) సందర్భంగా నిర్వహించిన కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రవాహం భారతీయ నాట్య కళాకారిణి లహరి (అమెరికా) కంజదళాయతాక్షికామాక్షిఅనే అంశాన్ని ప్రదర్శించింది. అలాగేతాళ్ల బత్తులసింధు భార్గవి, లక్కోజుధాత్రి, ఆత్మకూరిసువర్ణశ్రావ్యశ్రీ, శార్వాణి, జి.సత్యానందిని తమ పరిధి మేరకు అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మైమరిపింపచేశారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధాన ఆచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి,విశ్రాంత తెలుగు పండితులువెంపటిబాపయ్య శాస్త్రి విశ్రాంత ఉపాధ్యాయులు పాగోలు రమేష్ బాబు, వేదాంతం రఘురామ శర్మ తదితరులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు.

కాపు లకు బీసీ రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర కాపు జే.ఏ.సి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. కాపులు ఎదుర్కొంటున్న సమస్యపై కార్యాచరణ కోసం ఆదివారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ నాయకులు, పలు సంఘాల నాయకులు,రాధా రంగా మిత్ర మండలి ముఖ్య నాయకులు,ఉద్యమ జే ఏ సి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలన్నారు. కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలన్నారు.కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహనరంగా నామకరణం చేయాలన్నారు. ఈ సమావేశం లో ఉద్యమ జే ఏ సి నాయకులు ముత్యాల రామదాసు, ఆకులశ్రీనివాస్, నీలిబండ్ల రాజు,కోటా శ్రీనివాస్, ఓతుకోలు మార్కండేయులు,రాధా రంగా మిత్రమండలి సుంకర సాంబశివరావు, ఎమ్.నాగేశ్వరావు, గంటా సాయి వరప్రసాద్, కాపునాడు నాయకులు గళ్ళ సుబ్రహ్మణ్యం, రాయలసేన ఈశ్వర్, రొక్కం శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సారథుల ఎంపిక

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: గత కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షుల నియామకాన్ని ఎట్టకేలకు ఆపార్టీ నాయకత్వం ప్రకటించింది. మండలపార్టీ అధ్యక్షునిగా తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన రాయల సుబ్బారావును ఎంపిక చేయగా, పట్టణ పార్టీ అధ్యక్షునిగా కొంగల శ్రీనివాసరావు ఎంపికయ్యారు. గతంలో పలుమార్లు ఈ నియామకాలకై పార్టీ సమావేశాలు నిర్వహించినప్పటికీ, ఏకాభిప్రాయం కుదరకపోవటంతో వాయిదా పడింది. పార్టీ మహానాడు అనంతరం అధిష్ఠానం పెద్దల కమిటీని నియమించగా, వారు పలుదఫాలుగా చర్చలు జరిపి, అధ్యక్షుల నియామకాన్ని ప్రకటించారు.

ప్రశాంతంగా బీఎస్సీ నర్సింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-పెడన: పెడన మండలం నందమూరు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ఆదివారం బీఎస్సీ నర్సింగ్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు అడ్మిన్. పి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు జరిగిన పరీక్షకు 180 మంది విద్యార్థులకు గాను 170 మంది హాజరయ్యారని 10 మంది ఆబ్సెంట్ అని తెలిపారు.

ప్రమాదకరంగా అండర్ పాస్ వద్ద గోతులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: గోపువానిపాలెం అండర్ పాస్ వద్ద గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి.అండర్ పాస్ గుంతలు వాహనదారులు రాకపోకలకు పదరాని పాట్లు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. గోపువానిపాలెం వద్ద అండర్ పాస్ లో ఇరువైపులా ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్ళేవారు పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సదరు గుంతలు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు పీజీఆర్ఎస్‌తో వినతులు

విశాలాంధ్ర-విజయవాడ: కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నుండి వినతులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

జంతువులతో వచ్చే వ్యాధులపై అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా జీవకారుణ్య సంస్థ, భవానీపురం సాయి బాబా సత్సంగ సేవ సమితి సంయుక్త నిర్వహణలో 563 వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగినది. స్థానిక కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్య సంస్థ వద్ద ఈ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త సంచాలకులు డా.హనుమంతరావు, 52, 53 డివిజన్ల కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, మహదేవు అప్పాజీ ఈ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమంత రావు మాట్లాడుతూ పశు పక్ష్యాదుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సహజంగా వ్యాప్తి చెందే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు లేదా సంక్రమిత వ్యాధులు అంటారు. కారుణ్య సంస్థ జిల్లా సహాయ సంచాలకులు డా.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885 జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ల బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించినట్లు తెలిపారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్పొరేటర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలో, ర్యాబిస్‌పై అవగాహనతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి, ఏఎంహెచ్ఓ-1 డా.అన్నపూర్ణ, నవోదయ వెట్ సొసైటీ వెటర్నరీ డాక్టర్లు డా.గంగాభవాని, డా.రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, డా.రవికాంత్, డా.శ్రీలక్ష్మీ, 53వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, సాయిబాబా సత్సంగ సేవ సమితి కృష్ణశేఖర్, జీవకారుణ్య సంస్థ చైర్మన్ వెంకటేశ్వరరావు, వివిఎస్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-తెనాలి : జాబిల్లి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తెనాలి మండల స్థాయిలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 580 మార్కులు పైగా సాధించిన 7 విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2వేలు ప్రోత్సాహక బహుమతులను సంస్థ అధ్యక్షులు ఎ.అంజనేయులు, గౌరవ అధ్యక్షులు కొసరాజు వెంకట్రావు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లోని విద్యార్థులను ప్రోత్సహించాలనేది సంస్థ ఆశయ మన్నారు. జాతీయ అవార్డు గ్రహీత వేజెళ్ళ ఉమామహే శ్వర్ మాట్లాడుతూ సంస్థ ద్వారా విద్యార్థులకు చేయూత అందించటే గాక పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు కృషి చేస్తున్నామని నేలపాడు గ్రామం లో ప్రభుత్వ సహకారంతో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో శైలజ, పూర్ణచంద్రరావు, ప్రసాద్, పి.విజయలక్ష్మి, శ్రీదేవి, బి.శివరామకృష్ణ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి బాబూ జగజ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 40వ వర్ధంతి రైల్వేస్టేషన్ వద్ద, ఐతానగర్ లింగారావు సెంటర్ వద్ద ఉన్న విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ అభివృద్ధిలో ఆయన కృషిని కొనియాడారు. రక్షణ, కార్మిక, రైల్వే శాఖల మంత్రిగా పని చేస్తూ, ఆయా శాఖలలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి అనేకమందికి ఉపాధిని కల్పించారని వక్తలు కొనియాడారు. తొలుత రైల్వేస్టేషన్ అనంతరం లింగారావు సెంటర్ల వద్ద గల విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. కమిటి అధ్యక్షులు మేకల సురేష్, సెక్రటరీ నలుకుర్తి సద్గుణరావు, ట్రెజరర్ సిద్దెల కమలాకరరావు, తెనాలి రవికుమార్, యడ్లపల్లి అనీల్, అత్తోట శ్యామ్, మేకల కృష్ణకాంత్, ఉయ్యూరి అవినాష్, గాజులవర్తి రాజేష్, పినపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బురాన్ షరీఫ్ సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర, తెనాలి : కానిస్టేబుల్ స్థాయి నుండి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎస్.ఐ.గా పదోన్నతిపొంది పదవీవిరమణ చేసిన షేక్ బురాన్ షరీఫ్ సేవలు ప్రశంసనీయమని తెనాలి డీఎస్పి బి. జనార్దనరావు అన్నారు. టూ టౌన్ ఎస్ఐగా పనిచేసి పదవీ విరమణ చేసిన బురాన్ షరీఫ్ అభినందన సభ స్థానిక సుల్తానాబాద్ సమీపంలోని నవోదయా కళ్యాణమండపంలో ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి జనార్దనరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి పోలీసుశాఖ మన్ననలు అందుకున్న బురాన్‌షరీఫ్ అనుభవం, సేవలు భావి తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని డీఎస్పీ జనార్దనరావు అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని జనార్ధనరావు ఆకాంక్షించారు. అనంతరం టూ టౌన్ ఎస్.ఐ.గా పదవీ విరమణ చేసిన షేక్ బురాన్ షరీఫ్‌తో పాటు ఆయన సతీమణి షేక్ గౌహర్‌జహాను డీఎస్పీ జనార్ధనరావుతో పాటు పోలీసు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి రూరల్ సి.ఐ. ఆర్. ఉమేష్, ట్రాఫిక్ ఎస్.ఐ. బ్రహ్మయ్య, చుండూరు ఎస్.ఐ. రహమాన్, టూ టౌన్ ఎస్.ఐ.లు ఆర్. కొండయ్య, జార్జిబాబు, పోలీసు సిబ్బంది, బురాన్ షరీఫ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యరహిత రాష్ట్రంగా ఏపీ: రవికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మాదకద్రవ్యాలైన నల్లమందు, గంజా యి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత, విద్యార్థులు నిర్వీర్య మైపోతున్నారని ఏపీ ఈగల్ హెడ్, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం భారతీయ విద్యా భవన్, శ్రీ బొమ్మిడాల శ్రీకృష్ణ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'డ్రగ్స్ నివారణ-యువతకు అవగాహన' సదస్సులో మాట్లాడారు. నేటి సమాజంలో జరుగుతున్న నేరాలలో మత్తు పదార్థాలు.. మాదక ద్రవ్యాల వలన జరుగుతున్న నేరాలు అధికంగా ఉన్నాయని, వీటిని అరికట్ట డానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఈగల్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసింద న్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, గంజాయి సాగు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చి దిద్దడమే లక్ష్యంగా ఈగల్ వింగ్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి శ్రీ రామచంద్ర రాజు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు గురవుతున్న యువతలో మార్పు తెచ్చి బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈగల్ వింగ్ హెడ్ ఆకే రవికృష్ణ ప్రత్యేక చొరవతో శ్రమిస్తున్నారని, వారి కృషి అభినందనీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఈగల్ వింగ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులలో పరివర్తన తెచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ విద్యాసంస్థల డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను వాడుతున్న వారిలో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉండటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రవికృష్ణ ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీస్ వింగ్ ఎస్పీ నగేష్ బాబు, డీఎస్పీ అరవింద్, తెనాలి రెడ్ క్రాస్ చైర్మన్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా జీఎంఎస్ గుప్తా, వీరయ్య

విశాలాంధ్ర-పొన్నూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం శుభప్రదం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. రోటరీ క్లబ్ పొన్నూరు అధ్యక్షుడు జె.రవి రాకేష్ దేవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 2025-26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన అధ్యక్షునిగా జీఎంఎస్ గుప్తా, కార్యదర్శిగా వై.వీరయ్య, ఉపాధ్యక్షునిగా బి.రామారావు, మాజీ అధ్యక్షునిగా జె.రవి రాకేష్ దేవ్, ట్రెజరర్‌గా ఎన్.మేఘనాథ్, జాయింట్ సెక్రటరీగా ఎస్.రమేష్, సార్జెంట్ ఎట్టామ్స్‌గా బి.శ్రీనివాస్ రావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా ఎన్.బాలకృష్ణ, క్లబ్ లెర్నింగ్ ఫెసిలిటేటర్‌గా కె.రామకృష్ణ, క్లబ్ సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పి.రవీంద్రనాథ్, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్‌గా ఎంఎం ఖుదూస్, రోటరీ ఫౌండేషన్ డైరెక్టర్‌గా చౌదరి, మెంబర్‌షిప్ డైరెక్టర్‌గా టి.భాను ప్రసాద్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా కె.ఆంజనేయులు, యూత్ సర్వీస్ డైరెక్టర్‌గా ఏ.వెంకటేశ్వరరావు, ఎండ్ పోలియో డైరెక్టర్‌గా వి.రాజేంద్ర చౌదరి, ఇంటర్నేషనల్ సర్వీస్ డైరెక్టర్‌గా డి.విజయ్ కుమార్, ఒకేషనల్ సర్వీస్ డైరెక్టర్‌గా జి.శివరామకృష్ణలు 2025-26 పొన్నూరు రోటరీ క్లబ్ 50వ సంవత్సరపు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎంపిక కాగా, వీరిచే డిస్టిక్ గవర్నర్ నామిని 2026-27 రొటేరియన్ ఉదయ సుధీర్ పిలాని ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ రవి వడ్లమాని మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలలో అనేక సేవలు అందించడమే ధ్యేయంగా రోటరీ ముందుకు సాగుతుందని చెప్పారు. ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఉదయ్ సుధీర్ పిలాని మాట్లాడుతూ పొన్నూరు రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాల ద్వారా 3150లోనే ముందున్నదన్నారు. ఇండక్షన్ ఆఫీసర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ రోటరీ సమాజసేవ ద్వారా అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్నర్ వీల్, లయన్స్ క్లబ్, ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మొహర్రం ఉత్సవాలు

విశాలాంధ్ర-మంగళగిరి : నాగుల్ మీర పీర్ల పంజా కమిటీ ఆధ్వర్యంలో నులకపేట దర్గా వద్ద ఉరుసు ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, గొర్ల వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ పీర్ల పంజా వద్ద గంధం చల్లడం పుష్పగుచ్ఛాలు సమర్పించడం, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉరుసు ఉత్సవాలు గ్రామమంతట ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. సుమారు వారం రోజులు పాటు ఉత్సవాలు కొనసాగుతుంటాయని, దర్గాల వద్ద జరిగే ఉరుసు ఉత్సవాలలో ప్రత్యేక ప్రధానాలు, కోరికలు, మొక్కుబడులు తీర్చుకోవచ్చని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక శాంతి, ప్రత్యేకమైన ఆశీస్సుల కోసం భక్తులు సందర్శించే పవిత్ర స్థలంగా పరిగణించబడుతుందని చెప్పారు. ఈ ఉత్సవాలలో అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించబడతాయని, మండుతున్న బొగ్గులపై నడిచే సాంప్రదాయాన్ని వారు పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ బాషా, ఇలియాజ్, శ్రీను, ఖాసీం సాహెబ్, నాసర్ వలి, దుబాయ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని వైసీపీ మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ దొంతిరెడ్డి వేమారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తాడేపల్లి పట్టణంలోని అంజిరెడ్డి భవన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య అధ్యక్షతన తాడేపల్లి మండల స్థాయి కార్యక్రమం నిర్వహించారు. వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి సంవత్సరం కాలం గడిచిన వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, అమరా నాగయ్య, గోరా నాగ స్రవంతి, సంకురు మరియబాబు, దొంతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బండ్ల రాజేష్, మన్నకుమార్ ఆంజనేయులు, మేకా ప్రభాకర్ రెడ్డి, బాణావత్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె సవ్వడి వైఎస్సార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నిజ జీవిత సమస్యలకు దగ్గరగా ప్రజలతో పాటు నడిచిన నాయకుడు డాక్టర్ వైఎస్సార్ అని, జనం పట్ల ప్రేమ వారి హృదయాలను అర్థం చేసుకునే మనసుతో ప్రజల గుండె చప్పుడుకు అనుగుణంగా ఆయన సుపరిపాలన చేశారని వైఎస్సార్‌సీపీ స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు వై.ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి అన్నారు. అవర్ స్టేట్ అవర్ లీడర్, ఇండియన్ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు జి.శాంతమూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ జయంతి వారోత్సవాల్లో భాగంగా గొప్ప జ్ఞాపకాలు శీర్షికన మానవత విలువలు కలిగిన అనే అంశంపై వెబ్‌నార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాపిరెడ్డి కృష్ణారెడ్డి మోడరేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చిన్నవారైనా, పెద్దవారైనా, ధనికులైనా, పేదవారైనా అందరిని చిరునవ్వుతో పలకరించే స్వభావం, పేరుపెట్టి పిలవడం ఆయనకున్న విశిష్ట లక్షణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలు పాల్గొన్నారు.

జనసేన నేతల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాసరావుతోటలో జరిగిన ఛాయ్ విత్ జనసైనిక్స్ ఆత్మీయ సమావేశంలో జనసేన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పలు సూచనలు చేశారు. పత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించేలా అధినాయకత్వం చొరవ చూపించాలని, ఇందుకు కూటమి నేతలు సహకరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, సంకూరి శ్రీను, నగర కార్యదర్శులు మెహబూబ్ బాషా, కొత్తకోట ప్రసాద్, పుల్లంశెట్టి ఉదయ్‌లు అన్నారు. కార్యక్రమంలో అంజనా సేవాసమితి అధ్యక్షురాలు రాజనాల నాగలక్ష్మి, నేతలు మారుతీ కిషోర్, యర్రంశెట్టి సూరి, యిర్రి సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సృష్టికర్త భగవాన్ విశ్వకర్మ వారసులుగా ఉన్న విశ్వబ్రాహ్మణులు స్వాతంత్రానంతరం యాంత్రికరణ నేపథ్యంలో కులవృత్తులకు దూరమై ఆర్థిక, రాజకీయ, సామాజిక వివక్షతలకు గురవుతున్నారని వారి ముందు తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రావూరి భరద్వాజ అవార్డు గ్రహీత నూతలపాటి నాగేశ్వరరావు అన్నారు. శ్రీ విశ్వకర్మ పేద విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 28వ వార్షికోత్సవం స్థానిక అరండల్‌పేట శ్రీ ఆంధ్ర రాష్ట్ర ఏసీవి విశ్వబ్రాహ్మణ సమాజ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన వ్యవస్థాపకులు గోసుగుంట శేషగిరిరావు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా దాతల సహకారంతో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోటు పుస్తకాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వేదోపాధ్యాయులు ఆలూరి సుబ్రహ్మణ్య శర్మ, ప్రముఖ చిత్రకారులు పాములపాటి శివరామకృష్ణలను గౌరవ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్నాల శివప్రసాద్, ఉపాధ్యక్షులు కందేపు వెంకట్రావు, కార్యదర్శి కట్టెవరపు కృష్ణారావు, కోశాధికారి చిర్రావూరి సుధీర్ బాబు, సిహెచ్ వసంతరావు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు యలమర్తి ధర్మారావు, గన్నే వాసుదేవరావు, పూసపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

సోమవారం 07 జులై, 2025

జగ్జీవన్ రామ్ వర్ధంతి...

విశాలాంధ్ర - వినుకొండ : భారత మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జివి మాట్లాడుతూ. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జూనోటిక్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - వినుకొండ : మానవాళి మరియు జంతువుల ఆరోగ్యమైన జీవనం కోసం జూనోటిక్ వ్యాధులపై అవగాహన పొందడం అవసరమని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీరాములు తెలిపారు. వారు మాట్లాడుతూ. ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవం అనగా జంతువుల నుండి మనుషులకు మనుషుల నుండి జంతు వులకు వ్యాపించే వ్యాధులను జూనోసిస్ వ్యాధులు అంటారు అని అటువంటి జబ్బుల గురించి తెలియజెప్పడానికి ముఖ్యంగా జంతు ప్రేమికులకు వాటి గురించి తెలుసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జూలై 6 కేటాయించారు అని కనుక ప్రతి సంవత్సరం జూలై ఆరో తారీఖున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అందించు ఉచిత రేబిస్ టీకాలను అందరూ వారి పెంపుడు జంతువులకు వేయించుకోవాలని తెలియపరిచారు. 22 కుక్కలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి

విశాలాంధ్ర-రెంటచింతల: పల్నాట పురాతన పుణ్యక్షేత్రం సత్రశాలలో తొలి ఏకాదశి వేడుక ఘనంగా జరిగింది. వేకువ జామున మందకొడిగా మల్లయ్య స్వామి దర్శనాలు వచ్చిన భక్తులు పది గంటల నుండి క్యూ కట్టారు. ప్రత్యేక అభిషేకాలు చేశారు. రమాదేవి ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం చేశారు. ఆర్యవైశ్య సత్రంలో సావచాక సత్యనారాయణవ్రతం ఏర్పాటు చేశారు. మాచర్ల ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసింది. అధిక సంఖ్యలో భక్తులు ఆటోలు, సొంత వాహనాలలోనే మల్లన్న దర్శనానికి వచ్చారు. తెలంగాణ నుంచి కూడా భక్తులు వచ్చారు. దేవతామూర్తుల దర్శనానికి తెల్లవారు జామునుండి అవకాశం కల్పించటంతో రాత్రి నుంచే పోలీసులు బందోబస్తు నిర్వహించారు. 10 అన్నదాన సత్రాలలో అన్నదానం ఏర్పాటు చేశారు. రూ.23916లు దేవదాయశాఖకు తొలి ఏకాదశి సందర్భంగా ఆదాయం సమకూరినట్లు ఈఓ రామిరెడ్డి వెల్లడించారు. 8 ఏళ్లుగా సుమారు రూ. 25వేల ప్రసాదం ఉచితంగా పశర్లపాడుకు చెందిన వెన్నా వెంకటేశ్వర రెడ్డి, దంపతులు భక్తులకు పంపిణీ చేస్తున్నందుకు ఆలయ కమిటీ చైర్మన్ శివయ్య, ఈఓ రామిరెడ్డి అభినందనలు తెలిపారు. స్థానిక పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి

విశాలాంధ్ర-దుర్గి : మండలంలోని హిందూ దేవాల యాల్లో తెలుగువారి తొలి పండుగ తొలిఏకాదశి వేడుక లను ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి ఉప వాసాలు ఉండి శ్రీ మహా విష్ణువుకి ఇష్టమైన ఏకాదశిని దేవాలయాలల్లో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భక్తులు స్వామిని దర్శించుకొని మోక్షంను ప్రసాదించు అని కోరుకున్నారు. హిందువులకు అత్యంత విశిష్టత మైన, పవిత్రమైన పండుగ తొలిఏకాదశి అని పంచాం గకర్తలు వేదమంత్రాలతో ఉపదేశించారు. భక్తులు దేవాలయాల్లో రాత్రంతా జాగరణ చేస్తూ భగవతం లేదా విష్ణు సహస్ర నామ పారాయణం చేసి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

ప్రత్యేక పూజల్లో జీవీ దంపతులు..

విశాలాంధ్ర - వినుకొండ : తొలి ఏకాదశి పండుగ సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆదివారం ఉదయం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించి వినుకొండ నియోజక వర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుఖంగా వర్ధిల్లాలని కోరుకుంటూ స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ చారిత్రాత్మక చరిత్ర కలిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఒక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్ది ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. స్వామివారిని దర్శించుకునేం దుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన మునిసిపల్, పోలీస్, దేవాదాయ, వివిధ శాఖల అధికారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలకు ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాలలో రూ.5.83 కోట్లతో నూతనంగా నిర్మించే భవనాలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కళాశాల పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఎంతో గొప్ప చరిత్ర కలిగిన నాగార్జునుడు నడయాడిన ఈ ప్రదేశంలో ఏపీఆర్జేసీ కళాశాల ఎంతో ప్రతిష్టాత్మకమైంది అన్నారు.50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న ఈ కళాశాలకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అధ్యాపకులు తమ వృత్తిని ఉద్యోగంగా భావించకుండా బాధ్యత గా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈడబ్ల్యుఐడిసి చైర్మన్ ఎస్.రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సరోజిని, టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, శేరెడ్డి గోపిరెడ్డి, బోయా గోపిరెడ్డి, మైలపల్లి అప్పలరాజు, జనసేన అధ్యక్షుడు రాహుల్, గంట ధనుంజయరావు, చంద్రశేఖర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పౌర నిఘాతోనే సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు నగరం ఎదుర్కొంటున్న తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలకు పరిష్కారం పౌర నిఘాతోనే సాధ్యమని ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో 'ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఓరుగంటి నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎస్.వి.ఎల్. నరసింహారావు ప్రథమ గుంటూరు నగర లోక్ సభ సభ్యుని నేతృత్వంలో ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ 1955 లో ప్రారంభమైందని తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ పటిష్టమైన గ్రీవెన్స్ సెల్ ను రూపొందించి బలోపేతం చేయాలన్నారు. మానవత కార్యదర్శి కె. సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు నగరంలో వీధి వ్యాపారుల నుండి 40 వేల రూపాయలు వసూలు చేస్తున్న వారు, గుంటూరు కార్పొరేషన్‌కు కేవలం 2వేలు రూపాయలు మాత్రమే చెల్లించడం బాధాకరమన్నారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో ఇంటి పన్ను రెట్టింపు అయిందని, దీనికి తగ్గట్టుగా పౌర సేవలు మెరుగవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి, మానవత చైర్మన్ పావులూరు రమేష్, రేట్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. అంజిరెడ్డి, వి.సదా శివరావు, కనపర్తి రాఘవరావు, అన్నపూర్ణమ్మ, సూరం నారాయణరెడ్డి, చావా శివాజీ, సుందర రామయ్య పాల్గొన్నారు.

భవిష్య విద్యాసంస్థల అధినేత శ్రీధర్ మృతి

విశాలాంధ్ర- సత్తెనపల్లి : పట్టణానికి చెందిన భవిష్య విద్యాసంస్థల అధినేత ఇమాడాబత్తిన శ్రీధర్ ప్రకాశం బ్యారేజీ కృష్ణానదిలో పడి మృతి చెందారు. క్రితం రోజు తాను సాయిబాబా దేవాలయానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీధర్ మరలా తిరిగి రాకపోవటంతో అయన భార్య పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. అతని ఫోన్ సిగ్నల్ ఆధారంగా విజయవాడలో గత రాత్రి వరకు బంధువులు, మిత్రులు పలు ప్రాంతాలలో వెతికారు. విజయవాడ పోలీస్‌ల సమాచారం మేరకు కృష్ణా నదిలో తన మృతదేహాన్ని కనుగొన్నట్లు తెలిసింది. శ్రీధర్ మృతి చెందటానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పట్టణంలో అందరితో ఎంతో కలివిడిగా ఉండే శ్రీధర్ అకాల మరణం పట్ల విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తీవ్ర సంతాపం తెలిపారు. శ్రీధర్‌కి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విద్యారంగంలో గత 20 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారు. పాఠశాల నిర్వహణ, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలా ఇంకేమైనా అనేది తెలియవలసి ఉంది. ఏదిఏమైనా అర్ధాంతరంగా శ్రీధర్ తనువు చాలించటం తీరని లోటుగా అందరూ భావిస్తున్నారు.

కామ్రేడ్ వైఎల్ 14వ వర్ధంతి

విశాలాంధ్ర-గురజాల: పల్నాడు ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాలు, పాత్రికేయ వృత్తి ద్వారా గురజాలకు చెందిన యేచూరి లక్ష్మీనారాయణ (వైఎల్) గుర్తింపు పొందారు. ఆదివారం లక్ష్మీనారాయణ 14వ వర్ధంతిని కుటుంబ సభ్యులు నిర్వహించారు. స్థానిక శ్రీ అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకలలో నగర పంచాయతీ ఇన్ ఛార్జి చైర్మన్ షేక్ బడే జానీ, సీపీఐ పల్నాడు ఏరియా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏపీయుడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ సుబ్రహ్మణ్యం పాల్గొని లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. సిపిఐ పార్టీ ఉద్యమాలలో, పాత్రికేయ వృత్తిలో చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుమారుడు యేచూరి మణిదీప్, మాజీ సర్పంచ్ యేచూరి పద్మావతి శ్రీనివాసరావు, ప్రింట్ మీడియా అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, మాజీ అధ్యక్షుడు ఆచంట కృష్ణ కుమార్, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, బండి రవి, ఆశ్రమం నిర్వాహకుడు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు.

ఘనంగా తొమ్మిదవ శరగత్

విశాలాంధ్ర- మాచర్ల: మొహరం పండుగ వేడుకలలో భాగంగా శనివారం రాత్రి పట్టణంలోని పాత బజారులో పీర్ల చారి వద్ద తొమ్మిదవ శరగత్ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం 26 వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ షేక్ జానీ భాష మాట్లాడుతూ మొహరం వేడుకలు పది రోజులు జరుగుతాయని ఆయన్నారు. పీర్ల చావిడి వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం చుట్టూ 9వ రోజున పీర్లను ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో టిడిపి నాయకులు కొమెరా దుర్గారావు, యనుముల కేశవరెడ్డి, మూడవత్ వజ్రం నాయక్, టిడిపి మైనార్టీ పట్టణమాజీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రసూల్, షేక్ జాన్ అహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల ఊరేగింపు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో రొంపిచర్ల, విప్పర్ల, సంతగుడిపాడు, మునమాక, ఎడ్వర్డ్ పేట తదితర గ్రామాల్లో ఆదివారం పీర్ల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. 10వ సరగత్ పురస్కరించుకుని రొంపిచర్లలో మూడు పీర్ల చావిడి లలో గల పీర్లను ఘనంగా ఊరేగించారు. కనక తప్పెట్లతో, సన్నాయి మేళాలతో పీర్లను ఊరేగించారు. పీర్లను ఎత్తుకుని యువకులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. విప్పర్ల గ్రామంలో 10వ సరగత్ పురస్కరించుకుని గ్రామానికి చెందిన వల్లంశెట్టి నాగేశ్వరరావు వేసిన వేటగాడు, తుమ్మల ఖాదర్ భాషా వేసిన పెద్ద పులి వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వారి ఆయా వేషాలతో గ్రామంలో విన్యాసాలు చేస్తూ గ్రామస్తులను కనువిందు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గల పీర్ల చావిడిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

ఏకాదశి పూజల్లో జంగా

విశాలాంధ్ర-దాచేపల్లి : మండలంలో ప్రజలు తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దీనిలో భాగంగానే టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి గామాలపాడులోని శ్రీ చెన్నమల్లికార్జునస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో ఆలయాలు భక్తులు, మహిళలతో కిటకిటలాడాయి.

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

విశాలాంధ్ర-ఈపూరు : పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఈపూరు ప్రాంతీయ పశు వైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులలో రేబిస్ వ్యాధి ఒకటని, జూనోసిస్ పశువుల నుంచి మనుషులకు సంక్రమించే అవకాశముందని, పశు, మానవ వైద్యులు సమన్వయంతో పనిచేసి ఈ వ్యాధులను నియంత్రించాలని అన్నారు. ఈ వ్యాధులపై ప్రజల్లోనూ మరింత అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పెంపుడు కుక్కలకు ఉచిత రాబిస్ టీకాలు వేశారు. 20 పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగినదని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, కుక్కల యజమానులు పాల్గొన్నారు.

కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన

విశాలాంధ్ర - వినుకొండ : కొండపై కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అఖండ జ్యోతి ప్రజ్వలన మహోత్సవం లో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు (ఎంపీ) లావు శ్రీకృష్ణదేవరాయలు , మరియు ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతిని వెలిగించారు. ఎంపీ లావు మాట్లాడుతూ. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ధార్మిక చింతనను పెంపొందిస్తాయని అన్నారు. జివి మాట్లాడుతూ. వినుకొండ ప్రజలకు ఈ దేవాలయం ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రమని, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.లి అఖండ జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణ జరిగాయి. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి నాగేశ్వరరావు , డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

కడపలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఈ నెల 12, 13వ తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రత్యూష సుబ్బారావు పిలుపునిచ్చారు. శనివారం ఎన్ఎస్పీ కెనాల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు న్యాయవాది ఎం.ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నేటి సమాజానికి జన విజ్ఞాన వేదిక ఆవశ్యకత ఎంతో ఉందని ఆయన అన్నారు. మూఢ నమ్మకాలను నిర్మూలించడానికి, ప్రజలకు సైన్స్ ఫలాలు గురించి తెలియజేయడంతో పాటు ఉత్తమ పౌర సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు నేటి సమాజానికి చాలా అవసరం అన్నారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జన విజ్ఞాన వేదిక రైతు సంఘం కార్యదర్శి బత్తుల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలమారెడ్డి, సీనియర్ న్యాయవాది బత్తెన శ్రీనివాస్ బాబు, జన విజ్ఞాన వేదిక గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ రావు, పల్నాడు జిల్లా నాయకులు ఎస్ఎం సుభాని, సేతు రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

హక్కుల కోసం సమైక్య పోరాటానికి సిద్ధం కండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అంతా ఏకం కావాలని, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే భారీ బహిరంగ సభను అంతా కలిసి విజయవంతం చేయాలని, మన హక్కుల కోసం మనం పోరాడాలని విశ్రాంత డీజీపీ, ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ (ఏఐబీఎస్పీ) రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ జె. పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక మండల్ స్టడీ సర్కిల్ లో భారీ రాష్ట్ర మహాసభ ఏర్పాట్లపై చర్చించేందుకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈడబ్ల్యుఎస్ పేరుతో రిజర్వేషన్లు ఎందుకు ఇస్తున్నారు.. ఈ విషయాన్ని మనం నిలదీసి, నిగ్గదీసి అడగాలన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారం రావాలన్నదే మన ఏకైక లక్ష్యమని, ఆ దిశగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు. తమిళనాడు తరహాలో మన దగ్గర కూడా బ్లాక్ షర్ట్ ఉద్యమం మొదలవ్వాలి. జనాభాలో అత్యధిక వాటా ఉన్నా. బీసీలకు రాజ్యాధికారం విషయం నుంచి మరే విషయంలో కూడా న్యాయం జరగడం లేదన్నారు జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కూడా అదే దామాషాలో ఉండాలి. ఇందుకు గాను ఈ అంశాన్ని భారత రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో పెట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషాలో రిజర్వేషన్లు ఉన్నా, అధికారం మాత్రం నామమాత్రంగానే ఉంటోంది. మన సమస్యలు పరిష్కారం కావాలంటే మన చేతుల్లోకి రాజ్యాధికారం రావాలి. అందుకోసం పార్టీలకు అతీతంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలంతా ఏకం కావాలి. అప్పుడే మన లక్ష్యం సిద్ధిస్తుందని చెప్పారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

విశాలాంధ్ర-దాచేపల్లి : మొహర్రం అనేది ఇస్లామిక్ క్యాలెండర్ లో మొదటి నెల ప్రారంభం. ఇది అల్లాకు సంబంధించిన పవిత్రమైన మాసాల్లో ఒకటి. ఈ నెలకు చాలా గొప్ప ప్రాముఖ్యత నెలకొంది. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజులివి. దీనిలో భాగంగానే పాపాల విముక్తి కోసం మొహర్రం సంతాప దినాల్లో రెండు రోజుల పాటు కఠిన ఉపవాసాలు ఉంటారు. ముస్లిం సమాజానికి ఇవొక దుఃఖకరమైన రోజులు. మహమ్మద్ ప్రవక్త ముని మనవడు ఇమామ్ హుస్సేన్ తో పాటు హుస్సేన్ కర్బలా యుద్ధంలో అమరులయ్యారు. దాంతో వారి మృతికి సంతాపంగా తొమ్మిది రోజుల పాటు దుఃఖించేమే కాకుండా ఉపవాసాలు, ప్రత్యేక నమాజు, ధర్మ ప్రవచనాలతో కూడిన వివిధ భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. మానసిక, ఆధ్యాత్మిక ప్రక్షాళన కోసం సమాజ హితమైన ఎన్నో సేవలు చేశారు. ఖురాన్ పఠనం, పుణ్య కార్యాలు, దానధర్మాలు విరివిగా చేశారు. ఈ విధంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మొహర్రం సంతాప దినాలు సోమవారం జరిగే ఖత్తల్ తో ముగియనున్నాయి. ఈ సందర్భంగా దాచేపల్లి, నారాయణపురం ప్రాంతాల్లో సోమవారం నిర్వహించే తిరునాళ్ళకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది భక్తులు, మహిళలు తరలిరానున్నారు. వారంతా పీర్ల వద్ద తమ మొక్కులు చెల్లించుకుంటారు.

ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో ఉద్యోగ సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టాక ఉద్యోగులను సరిగ్గా పట్టించుకోవడంలేదని తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు 9 హామీలు ఇచ్చిందని, అందులో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అమలు చేసే ఉద్దేశం ఉన్నట్లు కూడా కనిపించడం లేదని అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం దశలవారీగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. ఉద్యోగులకు వెంటనే ఐఆర్ ప్రకటించాలని, జూలై నెల నుంచి ఇవ్వవలసిన డీఏను కూడా కలుపుకుంటే మొత్తం నాలుగు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, అందులో కనీసం రెండు డీఏలు ఇవ్వాలని అన్నారు. అలాగే 12వ పీఆర్సీ కమిషన్ ను వెంటనే నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలకు ఒక షెడ్యూల్ ఇచ్చి దశలవారీగా బకాయిలు చెల్లించాలని, జీఓ 114 ప్రకారం మిగిలిపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరారు. ఏపీజీఈఎఫ్ చైర్మన్ లు లెక్కల జమలారెడ్డి, వెంకటేశ్వర్లు, అనిల్, అలీ కరిముల్లా, వైఎస్ఆర్టీఏ అధ్యక్షులు పి.అశోక్ కుమార్ రెడ్డి, ఏ.రాధాకృష్ణారావు, ఎస్టీయూ(డి) అధ్యక్షులు రావుల సుధాకర్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తుళ్లూరులో ఆదివారం మార్కెట్

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని నిర్మాణం నేపథ్యంలో అభివృద్ధి చెందుతున్న తుళ్లూరులో ఆదివారం సండే మార్కెట్ విశేషంగా సందడిగా మారుతోంది. విశ్రాంతి దినం కావడంతో అమరావతి నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న వివిధ రాష్ట్రాల కార్మికులు పెద్ద సంఖ్యలో మార్కెట్ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. వారు నిత్యవసర వస్తువులు, కూరగాయలు, దుస్తులు వంటి వినియోగ సరుకులు కొనుగోలు చేస్తున్నారు. పెరుగుతున్న జనాభా, కొనుగోలు శక్తి దృష్ట్యా గుంటూరు నుంచే కాక, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. మార్కెట్ ప్రాంతమంతా సాయంత్రం నుంచే జనం రాకతో కిక్కిరిసిపోతుంది. రాత్రి 9 గంటల వరకు మార్కెట్ కార్యకలాపాలు జరుగుతున్నాయి. మార్కెట్ వాతావరణం వల్ల తుళ్లూరులో చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు అవకాశాలు పెరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

రాబిస్ టీకాల పంపిణీ

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలంలో ఆదివారం రాబిస్ వ్యాధి నివారణ కోసం టీకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. తుళ్లూరు, పెదపరిమి, మందడం గ్రామాల పశువైద్యశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పెంపుడు జంతు యజమానులు పాల్గొన్నారు. కుక్కలు, పిల్లులు వంటి మూగజీవాలకు యజమానులు స్వచ్ఛందంగా టీకాలు వేయించడంతో పశువైద్యాధికారులు హర్షం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల తీవ్రత నుంచి జంతువులను కాపాడుకోవడానికి టీకాలు తప్పనిసరని పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డా.ఆలపాటి మురళీకృష్ణ స్పష్టం చేశారు. పరిసర గ్రామాల్లోని ప్రజలు తమ జంతువుల ఆరోగ్యంపై అవగాహన కలిగి టీకాలు వేయించడాన్ని అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

అరుణాచలంకు ప్రత్యేక బస్సు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి డిపో నుంచి అరుణాచలంకు ఈ నెల 8వ తేది రాత్రి 9 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ (2×2 పుష్ బ్యాక్) బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ జీఎస్వీ విజయ్ కుమార్ తెలిపారు.

ఎముకలు, కీళ్ల వ్యాధులకు అధునాతన చికిత్సలు

ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్ కిరణ్

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : నేటి ఆధునిక కాలంలో ఎముకలు కండరాలు కీళ్ల వ్యాధులకు అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ యలవర్తి రాకేష్ కిరణ్ తెలిపారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ' ఎముకలు, కీళ్లు, వెన్నెముక సమస్యలు ' పై ఆదివారం ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యలవర్తి రాకేష్ కిరణ్ మాట్లాడుతూ మనిషికి ముఖ్యమైన అవయవాలలో వెన్నెముక ఒకటని, అలాంటి వెన్నెముక కు సమస్య వస్తే మనిషి సాధారణ జీవితం దుర్భరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా వెన్నెముకకు సంబంధించి తరచుగా కనబడే సమస్యలలో స్పాండిలైటిస్ అని, మెడ భాగంలో డిస్కులు అరగటం, వాటికి స్థానచలనం జరిగిన సమస్యలు ఉత్పన్న మవుతాయని అన్నారు. అదేవిధంగా మెడ సరైన పొజిషన్ లో ఉంచకుండా ఎక్కువ సమయం పని చేసే వారిలో సమస్యలు వస్తుంటాయని పేర్కొన్నారు ఎక్కువ సమయం పని చేసేవారు మెడలో డిస్కులు ఒత్తిడికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సయాటికా నరానికి ఒత్తిడి కలిగిస్తే ఆ నరం వెళ్లే కాలికి కూడా జాలు, నొప్పి ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని, ఈ సమస్యకు నేడు ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. కాల్షియం శాతం తగు మోతాదులో ఉండని కారణంగా ఎముకలు ఆస్టియో పోరాసిస్ అనే వ్యాధికి గురవుతాయని, ఈ సమస్య వల్ల చిన్న చిన్న కారణాలకు కూడా ఎముకలు విరిగి ప్రమాదం ఉంటుందన్నారు. మనం తీసుకునే ఆహారంలో కాల్షియం మన శరీరానికి ప్రయోజన కారిగా ఉండాలంటే డి- విటమిన్ అవసరమని, మనం చేసే పని రీత్యా ఎండలో ఉండకపోవటం వల్ల సరిపడా డి-విటమిన్ అందటం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోజు ఉదయం కనీసం నిమిషాలు శరీరానికి సూర్య రశ్మి తగిలే విధంగా వ్యాయామం చేయడం లేదా నడవటం వంటి పనులు చేయాలన్నారు. మన శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి బయట నుండి వచ్చే వైరస్, బ్యాక్టీరియాలపై పోరాడకుండా మన పైన పోరాడితే అటువంటి స్థితిని కీళ్లవాతం లేదా ఆర్థరైటిస్ అంటారన్నారు. ఈ ఆర్థరైటిస్ లో చాలా రకాలు ఉన్నాయని, చేతి వేళ్ళు వంకర పోవడం లాంటి సమస్యలు వచ్చినప్పుడు దానిని ఆస్టియో ఆర్థరైటిస్ అని తెలుసుకోవాలన్నారు. ఈ తరహా సమస్యలు వచ్చినప్పుడు డాక్టర్ సలహా మేరకు దీర్ఘకాలికంగా మందులు వాడుకోవాల్సి ఉంటుందన్నారు. మనం చేసే పనుల వల్ల గాని లేదా మన బరువు వల్ల గాని సాధారణంగా మోకాళ్లలో తొడ ఎముకకు, కాళీ ఎముకకు మధ్య ఒత్తిడి కలగకుండా చూసే కార్టిలేజ్ అనే పొర దెబ్బతిని మోకాళ్ళలో వేల మార్పిడి చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ సమస్య రెండు కాళ్లకు ఒకసారి వచ్చినా ముందుగా ఒక కాలుకి కీళ్ళ మార్పిడి చేయించుకుని కొంత కాల వ్యవధి తరువాత రెండో కాలుకు కీళ్ల మార్పిడి చేయించుకోవడం మంచిది అన్నారు. కీళ్ల మార్పిడికి నేడు ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, తద్వారా కీల మార్పిడి చేయించుకోవడం చాలా సులభతరమన్నారు. సాయిరాం, వివి రావు, సుబ్బారావు, రామారావు, ఆస్టర్ రమేష్ హాస్పటల్ సిబ్బంది బషీర్, జునాయిడ్ బాషా పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KANAPALA MANJUSHA (Old Name) W/o Kanapala Vijay Kumar R/o D.No. 5-588, Baptist peta, 15th Ward, Mangalagiri Mandal, Guntur Dist, A.P. I have changed My Name as KANAPALA SUBBULU (New Name) W/o Kanapala Vijay Kumar, Hereafter My Name is known as KANAPALA SUBBULU (New Name), W/o Kanapala Vijay Kumar.

CHANGE OF NAME

I, KALAKOTI MARY (Old Name) W/o Kalakoti Raja R/o D.No. 5-588, Baptist peta, 15th Ward, Mangalagiri Mandal, Guntur Dist, A.P. I have changed My Name as KALAKOTI DIVYA (New Name) W/o Kalakoti Raja, Hereafter My Name is known as KALAKOTI DIVYA (New Name), W/o Kalakoti Raja.

సీపీఐ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణ మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పట్టణ కమిటీని ప్రకటించారు. సీపీఐ పట్టణ కార్యదర్శిగా అన్నవరపు ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా నందం బ్రహ్మేశ్వరరావు, కమిటీ సభ్యులుగా చిన్ని సత్యనారాయణ, ఉడత శ్రీనివాసరావు, ఆకురాతి శ్రీనివాసరావు, ఎస్‌కే సుభాని, నందం చిన్న, ఆహ్వానితులుగా పత్తేపరపు శివప్రసాద్ ఎన్నుకున్నారు. అనంతరం కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. పట్టణ మహాసభకు ముందుగా మృతవీరులకు సంతాపాన్ని తెలియజేశారు. నూతన పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఎర్రజెండా ఎప్పుడూ గళమెత్తుతుందని అన్నారు. పేద, అణగారిన వర్గాలకు అండగా ఉంటానని తెలియజేశారు. పార్టీ బలోపేతానికై కృషి చేస్తామని తెలిపారు. ఒక బాధ్యతగా తనకిచ్చిన పదవికి వన్నె తెస్తానని ఈ సందర్భంగా అన్నవరపు ప్రభాకర్ తెలియజేశారు.

గ్రామ సీపీఐ కార్యదర్శిగా రామారావు

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు గ్రామ సీపీఐ కార్యదర్శిగా రామినేని రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రెండవ పర్యాయం రామారావును గ్రామ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే షేక్ రెహమాన్, షేక్ సుకుర్, ఎం.ఉమామహేశ్వరరావు, బండి సాంబయ్య, పచ్చల సాంబశివరావు, రామినేని భరత్‌ను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- తాడేపల్లి: భారత స్వతంత్ర సమర యోధులు, భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్



రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం టీడీపీ తాడేపల్లి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగజీవన్ రామ్ చిత్ర పటానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముమ్మడి సత్య నారాయణ, దారా దాసు, ఇట్టా భాస్కర్, అద్దంకి మురళి, మేకా పుల్లారెడ్డి, కుసుమ, నిర్మల, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి మున్సిపల్ ధర్నాను జయప్రదం చేయాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ గుంటూరు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ఈ నెల 7వ తేదిన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక నల్లచెరువు శానిటరీ డివిజన్ వద్ద ఆదివారం జరిగిన గ్రూప్ మీటింగ్‌లో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి, అధ్యక్షులు చినబోతుల వెంకట్రావులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు వెంటనే జీతాలు పెంచి గారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నగరపాలక సంస్థలో చనిపోయిన వర్కర్ల స్థానంలో వారి పిల్లలకు అవకాశం కల్పించాలని, రిటైర్డ్ అయిన వారికి పెన్షన్లు, గ్రాట్యుటీ చెల్లించాలని, వారి పిల్లలను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అలాగే నగర జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, బదిలీ కార్మికులను ఆప్కోస్‌లో పూర్తి కాలము వర్కర్లుగా నమోదు చేయాలని, మిగిలిన ఖాళీలకు కోవిడ్ వర్కర్లను తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పర్మినెంట్ కార్మికుల సరెండర్ లీవ్ సొమ్మును వెంటనే చెల్లించాలని, పీఆర్సీ ఇంక్రిమెంట్ల సొమ్ము ఇప్పించాలని, చెప్పులు, బట్టలు, కుట్టు కూలి, నూనెలు, టవల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్మికులు పాల్గొన్నారు.

యాదృచ్ఛికంగానే మన్నవ ఘటన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పొన్నూరు నియోజకవర్గం మన్నవ గ్రామానికి చెందిన యాదృచ్ఛికమైన, ఊహించని సంఘటన జరిగితే దీనిని అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు వైసిపి ఆరోపణలు చేస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడిలో గాయపడ్డ నాగమల్లేశ్వరరావుకు మెరుగైన వైద్యం అందకుండా చేసే, ఏదో విధంగా చనిపోయేలా చేయటం ద్వారా అల్లర్లు సృష్టించాలని వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారని అన్నారు. దాడి ఘటన జరిగిన టీ స్టాల్ ప్రదేశం వైసీపీకి చెందిన వారిదే.... సంఘటన జరిగిన సమయంలో వీరితో పాటు మరో ముగ్గురు వైసిపి కార్యకర్తలు ఉన్నారన్నారు. సీసీటీవీ ఫుటేజీలో గొల్ల చౌదరితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కూడా కనిపిస్తున్నారు. ఆ సమయంలో వాళ్లు ఎందుకు అక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మాట మాట పెరిగిన సందర్భంలోనే యాదృచ్ఛికంగానే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. వాస్తవాలను దాచిపెట్టి కేవలం టీడీపికి చెందినవారు ఉన్నారని పోలీసులకు సమాచారం ఎవరిచ్చారని ధూళిపాళ్ళ ప్రశ్నించారు. అంబులెన్స్‌ను కాదని ఆటోలో వైసిపి నాయకురాలకు చెందిన ఆసుపత్రిలో చేర్పించారు. దాడి జరిగిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లకుండా, వైసిపి నాయకురాలు ఆసుపత్రికి ఎందుకు తీసుకువెళ్లారని ప్రశ్నించారు. పరిస్థితి విషమంగా ఉందనే వాతావరణం సృష్టించడానికి, రాజకీయంగా లబ్ధి పొందేందుకు అతనికి సరైన వైద్యం అందకుండా చేసి అతని పరిస్థితి విషమంగా మార్చారన్నారు. వైసీపీ నాయకులు నీచ స్థాయికి దిగజారుతున్నారనేదానికి ఈ ఘటనే ఉదాహరణ. వైసిపి చెందిన ఐదుగురు కార్యకర్తలు, దాడికి గురైన నాగమల్లేశ్వరరావుతో సహా ఘటన ప్రదేశంలో ఆ సమయంలో ఎందుకు ఉన్నారో పోలీసులు దర్యాప్తులో తేల్చాలన్నారు. ఆసుపత్రిలో నాగమల్లేశ్వరరావు ఏదో విధంగా చనిపోయేలా చేసి అతని మరణాన్ని తమపై తోసే కుట్ర జరుగుతుందన్నారు. దీని మీద పోలీస్‌లు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నన్ను, కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశారు. ఇంత చేసినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కక్ష సాధింపులకు పూనుకోలేదన్నారు. ఈ సమావేశంలో దాసరి రాజామాస్టారు, కసుకుర్తి హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉపాధ్యాయులు వృత్తికి పునరంకితమై తల్లిదండ్రుల అభీష్టం మేరకు పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పరిరక్షించాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు అన్నారు. ఏపీటీఎఫ్ గుంటూరు మండల శాఖ ఆధ్వర్యంలో గుంటూరు జోన్ కన్వీనర్ పి.నాగశివన్నారాయణ అధ్యక్షతన జరిగిన రుక్మిణి, కరుణకుమారిల ఉద్యోగ విరమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బసవలింగారావు మాట్లాడుతూ పాఠశాల విద్యారంగం పలు సంస్కరణలుతో సంక్షోభంలో ఉన్నదని, సంక్షోభం నుంచి బయటపడాలంటే ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసేనప్పుడే వాటిని ఎదురుకుంటామని తెలిపారు. రుక్మిణి, కరుణకుమారిలు ఇరువురు 39 సంవత్సరాలుపైన ఉపాధ్యాయ వృత్తిని గౌరవప్రదమైన తీరులో ముగించారని, వారి సేవలు నేటితరం ఉపాధ్యాయులకు మార్గదర్శకమని కొనియాడారు. గుంటూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారులు ఖుద్దుస్, జ్యోతికిరణ్, మహమ్మద్ ఖాసీంలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖలీద్, మూర్తి, దాస్, లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, బాలరాజు, గురుమూర్తి, సుబ్బారావు, రమాదేవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మ జాతర



విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి బోసు బొమ్మ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ గుడి ఆలయంలో శ్రీ గంగానమ్మ పోతురాజు,మహాలక్ష్మి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గంగానమ్మ జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కోశాధికారి మేకా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనాదిగా వస్తున్న ఆచార ప్రకారం వర్షాలు బాగా కురవాలని రైతులకు పంటలు బాగా పండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ వేడుకలు జరిపినట్లు తెలిపారు. ఉదయం గంగానమ్మ అమ్మవారికి మంగళ స్నానం, పసుపు కుంకుమ, నైవేద్యం సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అనంతరం మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగానమ్మ పోతురాజు, మహాలక్ష్మి గ్రామ దేవతల సేవాసమితి ఉపాధ్యక్షులు భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి చింత శ్రీరామ్, ఉప కార్యదర్శి ఉండ్రు కళ్యాణ్ కుమార్, కార్యనిర్వాహక సభ్యులు తమ్మా నారాయణ రెడ్డి, పలగాని శివ నాగబాబు, తాడిబోయిన నాగ కోటేశ్వరరావు, దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, బండి సాంబిరెడ్డి- రాధా, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శేషారత్నం మృతికి ముప్పాళ్ళ, జంగాల సంతాపం

విశాలాంధ్ర-మంగళగిరి : ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు సతీమణి మాదల శేషారత్నం(80) శనివారం కన్నుమూసిన విషయం విధితమే. మంగళగిరి నియోజకవర్గానికి ప్రజాప్రతినిధిగా, నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన డాక్టర్ ఎంఎస్ఎస్ సతీమణిగా, మంగళగిరి నియోజకవర్గ ప్రజల ప్రేమను పొందిన మాదల రాజేంద్ర, రవీంద్ర మాతృమూర్తిగా ప్రజల ఆదరాభిమానాన్ని పొందిన శేషారత్నం మృతి బాధాకరమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యలు ఒక ప్రకటన సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో కొలువుతీరి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదివారం సేవించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నానో ఫర్టిలైజర్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గుంటూరు లోని డిసిఎంఎస్ కార్యాలయంలో సేల్స్ పాయింట్ పర్సనల్ ట్రైనింగ్ (ఎస్పీపీటీ) కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, బిజినెస్ మేనేజర్ హరి గోపాలంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినూత్న వ్యవసాయ ఇన్‌పుట్ లైన నానో ఫర్టిలైజర్స్ గురించి సేల్స్ పాయింట్ సిబ్బందికి అవగాహన కలుగజేశారు. అదే విధంగా సాంప్రదాయ ఎరువులు కంటే ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ నానో యూరియా, నానో డీఏపీ, నానో జింక్, నానో కాపర్ వాడకం, ప్రయోజనాల గురించి తెలియజేశారు. అలాగే రసాయన ఎరువుల తగ్గింపు.. పర్యావరణ అనుకూలమైన నానో ఎరువుల స్వీకరణను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి ప్రణం కార్యక్రమ వివరించారు. తొలుత నానో ఎరువులు, సాగరిక ఉత్పత్తులలో అత్యధిక అమ్మకాలు సాధించిన సేల్స్ సిబ్బందికి ప్రోత్సాహం మరియు ప్రసంచల చిహ్నాంగా గుర్తింపు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ మేనేజర్ కె. శ్రీనివాసరావు, ఇఫ్‌ఎఫ్ సిఓ ఫీల్డ్ ఆఫీసర్ రఘు సురేంద్ర పాల్గొన్నారు.

ఆటోను కారు ఢీ.. ఐదుగురికి గాయాలు

విశాలాంధ్ర-తుళ్లూరు: మందడం సీడ్ యాక్సెస్ రహదారి వద్ద ఆదివారం ఆటోని కారు ఢీ కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారు.వీరు చిలకలూరిపేట దగ్గర మురికిపూడి గ్రామానికి చెందినవారు.క్షత గాత్రులను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాళ్లాయపాలెం శ్రీ శైవక్షేత్రం దగ్గర నుంచి వెంకటపాలెం లోని వెంకటేశ్వర స్వామి గుడికి వెళుతుండగా ప్రమాదం జరిగింది.

గీతిక ఉమెన్స్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : సామాన్యులకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో గీతికా ఉమెన్స్ ఆసుపత్రిని ప్రారంభించామని ఎండీ డాక్టర్ గుమ్మడి స్వప్న చెప్పారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన గీతికా ఉమెన్స్ హాస్పిటల్ ను ఎండి డాక్టర్ గుమ్మడి స్వప్న లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మెటర్నరీ, గైనెకాలజీ, ల్యాప్రోస్కోపీ విభాగాలను ప్రారంభించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాన్యులకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని చెప్పారు. డా. క్రాంతి కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ గుమ్మడి స్వప్నకు వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవం ఉందని చెప్పారు. తమ కుటుంబంలో 40 మంది డాక్టర్లు ఉన్నారన్నారు. నగరవాసులు ఈ ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

సాయిబాబా మందిరంలో సామూహిక సత్యవ్రతాలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : తొలి ఏకాదశి పురస్కరించుకుని గండిగుంట బైపాస్ రోడ్డు షిర్డిసాయిబాబా మందిరంలో ఆదివారం సామూహిక సాయిసత్యవ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా బాబాకు పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు ఘనంగా జరిపించారు. ఉయ్యూరు, గండిగుంట పరిసర గ్రామాల నుండి మహిళలు పెద్దయెత్తున తరలివచ్చి వ్రతంలో పాల్గొన్నారు. అయ్యప్ప దేవస్థానం సొసైటీ పూజారి కామేశ్వరశర్మ పూజారి కార్యక్రమాలు జరిపించారు. భక్తులకు మాజీ ఎమ్మెల్యే అన్నేబాబూరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే అన్నే విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు మరలి, ప్రియాంక, ప్రసాద్, అరుణ పెద్దయెత్తున అన్న సమారాధన చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం చినముత్తేవి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం 1993-1994 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో చదివిన 37 మంది విద్యార్థులలో 30మంది విద్యార్థులు పాల్గొని కుశల ప్రశ్నలతో ఆనందోత్సాహాలతో గడిపారు. వీళ్ళకి చదువు చెప్పి విశ్రాంతి జీవితం గడుపుతున్న ప్రధానో పాధ్యాయులు నాగనబోయినఅంజయ్య, లెక్కలమాస్టారుచిరువోలు కోదండ రామ ప్రసాద్, డ్రిల్ మాస్టారు చలపతిరావు హాజరై అప్పటి ముచ్చట్లను సభా ముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ ముగ్గురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అలాగే వీరంతా "గెట్ టుగెదర్"తో ఎంజాయ్ చేశారు.

మొహర్రం త్యాగానికి ప్రతీక

విశాలాంధ్ర - గుడివాడ : మొహరం పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఊరేగింపును ఆదివారం పట్టణంలోని ముస్లిం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముజ వర్, సయ్యద్ ఆరిఫ్, నాజీమున్నిసా, కొండపల్లి అల్లాఫ్‌రజా, కాలేషాఫీర్ బాజీ, అహమ్మద్ బేగ్, అబ్దుల్ అలీమ్, సయ్యద్ ఇర్ఫాన్, అహ్మద్ బేగ్ రహీమున్నిసా, అజీనులు మాట్లాడుతూ మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అన్నారు. విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకతననికి గుర్తుగా ఈ దినం జరుపుకుంటారన్నారు. రక్తతర్పణ చేయడం మన మానవ జాతి త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతని తెలిపారు.

ఆషాడ సారె సమర్పణ

విశాలాంధ్ర-కూచిపూడి : భట్ల పెనుమర్రు గ్రామంలో ఆదివారం మహిళల పర్యవేక్షణలో ఆషాడ మాసంలోని తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామ దేవత శ్రీ గంగానమ్మతల్లికి, శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మ వారికి మంగళ వాయిద్యాల నడుమ ఆషాడ సారె అర్చకులు అగ్నిహోత్రం శేషాచార్యులుకు అందజేశారు.

ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలి

- రెయిన్‌బోలో నవజాత శిశువులు, చిన్నపిల్లలకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలు
- రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవంతంగా నేఫ్-2025 సదస్సు
- నవజాత శిశువులు, చిన్నపిల్లల చికిత్సల్లో అత్యాధునిక చికిత్సా విధానాలపై నిపుణుల ప్రసంగాలు
- వందల సంఖ్యలో హాజరైన నియోనెటాలజిస్టులు, పీడియాట్రీషియన్లు

విశాలాంధ్ర-విజయవాడలబ్బీపేట: నూతన ఆవిష్కరణల ద్వారా మెరుగైన చికిత్సలు అందించే అవకాశం లభిస్తుందని, ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్ శిష్టా తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, నేషనల్ నియోనెటాలజీ ఫోరం సహకారంతో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేఫ్-2025 పేరుతో నియోనేటల్ అండ్ పీడియాట్రిక్ ఎమర్జెన్సీస్ సదస్సు జరిగింది. నగరంలోని నోవోటెల్ హోటల్లో ఆదివారం నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ రామ్ ప్రసాద్ తదితర నిపుణులు ప్రసంగించారు. నవజాత శిశువులు, చిన్నపిల్లలకు సంబంధించిన అనేక నూతన చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయని రామ్ ప్రసాద్ అన్నారు. ఆధునిక వైద్య చికిత్సలను ప్రజలందరికీ చేరువ చేసేందుకు రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కృషి చేస్తోందని తెలిపారు. ఆ క్రమంలోనే, గత పదేళ్లుగా 'నేఫ్' సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. నవజాత శిశువులు, చిన్నపిల్లలకు సంబంధించిన అత్యవసర చికిత్సల్లో అత్యంత అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. సమస్యను నిర్ధారించుకోవడం, సరైన నిర్ణయం తీసుకోవడం, సకాలంలో చికిత్సనందించడం కీలకాంశాలుగా నిలుస్తాయని తెలిపారు. నియోనేటల్, పీడియాట్రిక్ విభాగాల్లోని నవీన చికిత్సా విధానాలపై నైపుణ్యం సాధించి, రోగులకు మరింత మెరుగ్గా సేవలందించాలని డాక్టర్ రామ్ ప్రసాద్ సూచించారు. అనంతరం, రెయిన్బో విజయవాడ ఫెసిలిటీ డైరెక్టర్, నేఫ్-2025 నిర్వాహకులు డాక్టర్ వి. ప్రసాద్ మాట్లాడుతూ వివిధ విభాగాల వైద్య నిపుణులు, సాంకేతిక సంపత్తి అందుబాటులో ఉంటే అత్యవసర పరిస్థితులను సక్రమంగా నిర్వహించవచ్చని, రాష్ట్రం లోని మరెక్కడా లేని విధంగా, కరెన్సీనగర్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో అత్యాధునిక నియోనేటల్, పీడియాట్రిక్ విభాగాలున్నాయని వెల్లడించారు. రెయిన్బోలో పీడియాట్రిక్ పల్మనాలజీ, పీడియాట్రిక్ న్యూరాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ, పీడియాట్రిక్ హెమటో ఆంకాలజీ, పీడియాట్రిక్ రుమటాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాలతో పాటు, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ నియోనేటల్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ విభాగాలున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఎస్.సి.పి. రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వంశీ శివరామరాజు, డాక్టర్ వీణ అక్కినేని, డాక్టర్ శ్రీకాంత్ దోమల, డాక్టర్ శివ సత్య ప్రసూన్ కొర్రపాటి, టి. రమేష్ కుమార్, డాక్టర్ హేమకుమార్, డాక్టర్ బ్రజేష్నా, డాక్టర్ జి. పూజ, డాక్టర్ బి. పవన్ కుమార్, డాక్టర్ వైభవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు టీడీపీ అండ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కృత్తివెన్ను : పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పల్లిపాలెం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్త బొడ్డు ఏడుకొండలు కుటుంబ సభ్యులకు ఐదు లక్షలు చంద్రన్న బీమా చెక్కును అందించారు. దేశంలో ఏ పార్టీ ఇవ్వనంత భరోసా పార్టీ కార్యకర్తలకు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, డీసీ చైర్మన్ నెక్కంటి విజయ భాస్కర్ రావు, వైస్‌చైర్మన్ బొర్రా ఏడుకొండలు, బస్వాని బంగార్రాజు, నాగిడి చెన్నకేశవరావు, సూరగాని బ్రహ్మం, పులగం చిన్నబ్బులు, యాదిరెడ్డి కొండ, కూనసాని చిన్న, నాగిడి గోవిందం, బొడ్డు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యాలయంలో వరల్డ్ 'జూనోసిస్ డే'

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ ప్రాంతీయ పశు వైద్యాలయంలో ఆదివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా కుక్కలకు పిచ్చి వ్యాధి నివారణకు టీకాలు ఉచితంగా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఎం ఎస్ ఏ దివాకర్ ఆధ్వర్యంలో వేశారు. అలాగే మండల పశువైద్యాధికారిడాక్టర్ విజయ్ ఆధ్వర్య లో భట్లపెనుమర్రు, కోసూరు వైద్యశాలలలో నిర్వహించగా మండలంలోని సచివాలయాలలో పశు వైద్య శాఖ సహాయ సిబ్బంది పెంపుడు కుక్కలకు వైద్య సేవలునిర్వహించారు.

బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-నందిగామ: దేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అనిర్విచరణ మైనవని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు ఆదివారం స్థానిక శాసన సభ్యురాలు కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా హక్కుల సాధన కోసం ఆయన జీవితాంతం పోరాటాలు చేశారని దేశానికి ఆయన చేసిన సేవలు అనిర్విచరణమైనవన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు రాష్ట్రంలో కూటమి పాలన ఆయన ఆశయా లకు అనుగుణంగా జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, బిసి సీనియర్ నాయకులు మనబోతుల శ్రీరామ్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

తుమ్మూరు ట్రస్ట్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-ఉయ్యూరు : గ్రామంలో పలు సేవా సంక్షేమ ప్రోత్సాహక కార్యక్రమాలు చేస్తున్న తుమ్మూరు పిచ్చిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీ యమని మండలంలోని బోళ్లపాడు గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి కొనియాడారు. ఆదివారం ట్రస్ట్ కార్యాలయంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాలుగా తుమ్మూరు పిచ్చిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ విద్యా ర్థులకు ఉపకార వేతనాలు అందించడంతోపాటు గ్రామ ప్రజలకు ఆరోగ్యాన్ని ప్రసాదించేందుకు ఉచిత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం విశేష సేవలు అందిస్తున్న ట్రస్టు ప్రతినిధులకు గ్రామం తరపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. సేవకు ప్రతి రూపంగా ట్రస్టు ముందుకు సాగడం విద్యార్థుల ఉన్నత శిఖరాలకు అధిరోహిం చడానికి దోహదపడుతుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్‌చైర్మన్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు తుమ్మూరు నాగేశ్వర్ రెడ్డి ఎంపీటీసీ తుమ్మూరు గంగరత్నం, గ్రామ పెద్దలు తుమ్మూరు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశిలో "గురుపూజోత్సవం"

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచి పూడి లోనే శ్రీ సత్య సాయి బాబా మందిరంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆధ్వర్యంలో "గురుపూజోత్సవం" వేడుకలు నిర్వహించారు చల్లపల్లి "ఖండ కార్యావహ" భూమా భవాని శంకర్ ఈ కార్యక్రమ విశిష్టతను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించిన కార్యక్రమంలో మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, డైరెక్టర్‌గా నున్న బిజెపి నేత డాక్టర్ పోలన అశోక్ కుమార్, కార్యక్రమం నిర్వాహకులు సోమయాజులు అనంత రామశర్మ, శ్రీ రామాంజనేయులు, తాతా మణికంఠ, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

ఇమామ్ హుస్సేన్(మొహరం)వర్ధంతి

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ మండలంలోని కాజ గ్రామంలో రెండు మసీదులకు చెందిన ముస్లిం సోదరులు మొహరం సందర్భంగా ఆదివారం పీర్లు ఊరేగింపు నిర్వహించారు. కర్బలా అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. హజ్రత్ ఇమామ్ హుస్సేన్ వర్ధంతి నిర్వ హించి శ్రద్ధాంజలి ఘటించారు. కాజలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిజావత్ మహమ్మద్ హుస్సేన్, ఎండి ఇబ్రహీం, సయ్యద్ మతీన్ పాల్గొన్నారు. అలాగే శనివారం గ్రామంలో పర్యటి ంచిన శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సైతం పీర్లతో ఊరేగింపు నిర్వహించారు. మొహరం కార్యక్రమం మండలంలోని భట్ల పెనుమర్రు, నిడుమోలు లోనే ముస్లిం సోదరులు నిర్వహించారు.